**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

పత్రికా ప్రకటన తేదీ.10-06-2018.

# మారుతీ కాలనీలో సీసీ కెమేరాల నిఘా ఏర్పాటు

## *సీసీ కెమేరాల పర్యవేక్షణ వ్యవస్థ ప్రారంభించిన జాయింట్ పోలీస్ కమీషనర్*

విజయవాడ నగరంలో అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ముఖ్యమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం ద్వారా విజయవాడను సీసీ కెమేరాల నిఘా నీడలోకి తీసుకురావడం ద్వారా విజయవాడలో నేరం చేస్తే దొరికిపోతామన్న భావన నేరగాళ్ళలో కలిగించడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో జరిగిన పలు సంచలనాత్మక కేసులలో నిందితులను, వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులను పట్టుకోవడంలో, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. అలాగే ప్రయాణీకులు ఆటోలో పోగొట్టుకున్న విలువైన సొత్తును సీసీ కేమేరాల నిఘా ద్వారా గుర్తించి ఆయా కేసులను ఛేదించడం జరిగింది.

ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృషిల్లో ఉంచుకుని కాలనీలు, వాణిజ్య సముదాయాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం నిఘా వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ప్రజలు తమ వంతు పాత్రను నిర్వర్తించి సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా కొన్ని జాగ్రత్తలు తీసుకోగలిగితే పలు రకాల నేరాలను కట్టడి చేయడంతో పాటు, శాంతి భద్రతలను మరియు వాహన రాకపోకల నియంత్రణలను మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చు.

ఈ నేపథ్యంలో ముందస్థు భద్రతా చర్యల్లో భాగంగా పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మారుతీ కాలనీ వాసులు కాలనీ మొత్తం పర్యవేక్షించే విధంగా సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోగా ది.10.06.2018న విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు వాటిని ప్రారంభించారు.

కార్యక్రమంలో జాయింట్ సిపి గారు మాట్లాడుతూ... విజయవాడలో భద్రత కల్పించేందుకు పోలీసు శాఖ వినూత్నంగా ఈ నేత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అసక్తి కనబరచి చాలా మంది ప్రజలు ముందుకు రావడం వలన పోలీస్ మరియు ప్రజల భాగస్వామ్యంతో విజయవాడ నగరంలో పలు ప్రదేశాలు మరియు కాలనీల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా గతంతో పోల్చితే ప్రస్తుతం కాలంలో వివిధ నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టి ఆశించిన ఫలితాలు వచ్చాయన్నారు. సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం ద్వారా వివిధ నేరాలు అదుపులో ఉండటమే కాకుండా పబ్లిక్ ప్రదేశాల్లో చిల్లర గొడవలు తగ్గాయన్నారు. ప్రస్తుతం సీసీ కెమేరాలు తక్కువ ధరకు లభ్యమవుతున్నాయని, వీటిని ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసుకోవడం వలన భవిష్యత్తులో చాలా వరకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ముఖ్యంగా సీసీ కెమేరాలు ఉంటే ఆ ప్రాంతంలో నేరం చేయడానికి నేరస్థులు సాహసించరని, అలాగే కాలనీ వాసులకు మానసిక స్థైర్యం వస్తుందని సీసీ కెమేరాల ఆవశ్యకత గురించి వివరించారు.

విజయవాడ క్రైమ్ డి.సి.పి శ్రీమతి షిరీన్ బేగం గారు మాట్లాడుతూ పోలీసు శాఖ ఎల్.హెచ్.యమ్.ఎస్ (లాక్‌డు హౌస్ మొనెటరింగ్ సిస్టమ్)ను ఊళ్ళు వెళ్ళు వారి గృహాలు దొంగతనాలకు గురి కాకుండా ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థను కాలనీ వాసులకు వివరించడం జరిగింది. ఎవ్వరైనా ఊరు వెళ్ళేటప్పుడు, స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎప్పుడు వెళ్ళేది, తెలియజేస్తే చాలు, ఆ స్టేషన్ వారు ఎల్.హెచ్.యమ్.ఎస్ సిస్టమ్‌ను ఆ గృహమునందు ఉంచుతారు. ఈ సిస్టమ్ ఉండుటవలన ఎవ్వరైన దొంగ ఇంట్లోకి ప్రవేశిస్తే, ఆ స్టేషన్ నందు ఎలర్ట్ అందుతుంది. వెంటనే పోలీసులు ఆ ఇంటిని చేరి దొంగను పట్టివేయడం జరుగుతుంది. ఈ సిస్టమ్‌ను విరివిగా విని యోగించు కోవాల్సిందిగా ప్రజలను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన చుట్టు ప్రక్కల కాలనీ వాసులు కూడా త్వరలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకుంటామని ముందుకు రావడం జరిగింది. కార్యక్రమంలో వివధ నేరాలను కట్టడి చేయడంలో సీసీ కెమేరాల పాత్ర గురించి మరియు నేరాలను కట్టడి చేయడానికి పోలీస్ శాఖ ప్రజలకు ఉచితంగా అందిస్తున్న లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం ఉపయోగాల గురించి కాలనీ వాసులకు వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ మేయర్ శ్రీ కోనేరు శ్రీధర్, మారుతీ కాలనీ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ జయరాజు, విజయవాడ లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం మరియు క్రైం, ట్రాఫిక్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---